**విజయవాడ నగర పోలీస్ కమీషనర్  కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.28.12.2018.**

# కళ్యాణ మండపంలో బంగారు నగలు దొంగిలించిన నిందితురాలు అరెస్ట్

***నిందితురాలు వద్ద నుండి సుమారు రూ.4 లక్షల విలువైన 24 కాసుల బంగారం స్వాధీనం***

కానూరు అశోక్‌నగర్‌కు చెందిన 65 సంవత్సరాల వయసున్న నిందితురాలు ది.19.12.2018న కానూరులో ఒక కళ్యాణమండపంలో జరిగిన శుభకార్యానికి వెళ్లింది. అక్కడ అదే శుభకార్యానికి వచ్చిన హైదరాబాద్‌కు చెందిన ఒక మహిళ తన బ్యాగ్‌లో బంగారు ఆభరణాలు సర్దుకోవడం గమనించింది. దురాశతో ఆ నగలను ఎలాగైనా దొంగిలించాలని నిర్ణయించుకుని అదను కోసం ఎదురుచూసి బాధితురాలు ఏమరుపాటుగా ఉన్న సమయంలో నగలు కలిగిన బ్యాగ్‌ను దొంగిలించడం జరిగింది.

ది.28.12.2018న పెనమలూరు క్రైమ్ పోలీసులకు అందిన సమాచారము మేరకు కానూరు పంచాయితీ పరిధిలో ఉన్న అశోక్ నగర్‌లో నిందితురాలిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో ది.19.12.2018న కానూరు వద్ద ఉన్న ఒక కళ్యాణమండపంలో బంగారు ఆభరణాలు చోరీ చేసినట్లు వెల్లడి కావడంతో నిందితురాలిని అరెస్ట్ చేసి, ఆమె వద్ద నుండి సుమారు రూ.4 లక్షల విలువైన 24 కాసుల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--